# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 20-11-2024 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా 55వ ఎడిషన్ గోవా లోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో ఈరోజు సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమయ్యింది.
- జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల చివరిదశ పోలింగ్ లో 5 గంటల సమయానికి 67.59 శాతం ఓటింగ్ నమోదైందని అధికారులు వెల్లడించారు.
- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈరోజు ప్రశాంతంగా ముగిసింది.
- ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత మహిళల హాకీ జట్టు విజయం సాధించింది.
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్ - మనసులోని మాట" కార్యక్రమం 116వ సంచిక ఈనెల 24న ప్రసారమవుతుంది.

==============================

ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా 55వ ఎడిషన్ గోవా లోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో ఈరోజు సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమయ్యింది. ప్రారంభ వేడుకలో భాగంగా ఆస్ట్రేలియన్ చిత్ర దర్శకుడు మైఖేల్ గ్రేసీ రూపొందించిన 'బెటర్ మ్యాన్' చిత్రాన్ని ప్రదర్శించడంతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అంతకముందు క్రియేటివ్ మైండ్స్ ఆఫ్ టుమారో పేరిట నిర్వహించిన చర్చా గోష్టి లో చిత్ర పరిశ్రమకు చెందిన వివిద రంగాల ప్రముఖులు పాల్గొని విలువైన సమాచారాన్ని పంచుకున్నారు. అలాగే 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో ఫిల్మ్ బజార్ను సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు ఇతర ప్రముఖులతో కలిసి ప్రారంభించారు.

==============================

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈరోజుతో ముగిసింది. ఈరోజు జరిగిన చివరి దశలో సాయంత్రం 5 గంటల సమయానికి ఎన్నికల కమిషన్ అందించిన సమాచారం ప్రకారం, 38 స్థానాల్లో 67.59 శాతం మంది ఓటర్లు తమ ఓటు

హక్కును వినియోగించుకున్నారు. చివరి దశ ఎన్నికల్లో అత్యధికంగా సంతాల్ పరగణాలోని మహేశ్పూర్ నియోజకవర్గంలో 79.40 శాతం పోలింగ్ నమోదైంది. నాలా (78.75 శాతం), శరత్ (77.94 శాతం), సిల్లి (76.70 శాతం), షికారిపరా (74.31 శాతం) అధిక పోలింగ్ నమోదైన ఇతర నియోజకవర్గాల్లో ఉన్నాయి. బొకారో అర్బన్ (50.52 శాతం), ధన్ బాద్ (52.31 శాతం)లో అత్యల్ప పోలింగ్ నమోదైంది. కాగా నవంబర్ 13న 43 స్థానాలకు జరిగిన తొలి విడతలో 66.65 శాతం ఓటింగ్ నమోదైంది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

సమాజం లో మార్పు కోసం, సమానత్వం కోసం విద్య ఒక మాధ్యమం అని ఉప రాష్ట్రపతి జగదీప్ ధనకర్ అన్నారు. ఈ రోజు రాజస్థాన్ లోని ఝుంఝును జిల్లాలోని కజ్రిలో వున్న జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులతో మాట్లాడుతూ... విద్యార్థులు అవలంబించాల్సిన సంస్కృతి, శిక్షణ ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే విలువలను నేర్పించచాలని అన్నారు. దేశానికి గ్రామలే పట్టు కొమ్మలని, రైతులు దేశానికి అన్నదాత అని ఉపరాష్ట్రపతి పేర్కొంటూ.....

(వాయిస్ 32 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత మహిళల హాకీ జట్టు విజయం సాధించింది. ఈరోజు ఫైనల్‌లో 1-0తో చైనాపై విజేతగా నిలిచింది. దీపిక 31వ నిమిషంలో గోల్ చేసి భారత్‌ను ఆధిక్యంలో నిలిపింది. తొలి అర్ధ భాగంలో ఇరుజట్లు ఒక్క గోల్ చేయకలేకపోయాయి. మూడో క్వార్టర్ ఆరంభంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను దీపిక గోల్‌గా మలిచింది. రెండో అర్ధ భాగంలో స్కోరును సమం చేయడానికి చైనా ప్రయత్నించగా భారత్ అడ్డుకుంది. భారత్ ఈ టైటిల్‌ను దక్కించుకోవడం ఇది మూడోసారి.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్ - మనసులోని మాట" కార్యక్రమం 116వ సంచిక ఈనెల 24వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. "మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు, సలహాలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్ కు ఈనెల 22వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు హైదరాబాద్ లో జరిగే కోటి దీపోత్సవంలో పాల్గొననున్నారు. రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్న రాష్ట్రపతి లోకమంతన్ ప్రారంభోత్సవ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈరోజు ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు జరిగిన పోలింగ్ లో ఈరోజు సాయంత్రం 5 గంటల సమయానికి 58.22 శాతం పోలింగ్ నమోదైందని అధికారులు వెల్లడించారు. జిల్లాల వారీగా చూస్తే ముంబై నగరం 49.07 శాతం, థానే 49.76 శాతం నమోదయ్యాయి. అధికార భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని మహాయుతి కూటమి, మహా వికాస్ అఘాడీ కూటమి ఈ ఎన్నికల్లో పోటీ పడుతున్నాయి.

అధికారిక పోలింగ్ సమయం తర్వాత కూడా పొడవైన క్యూలైన్లు కొనసాగడంతో సాయంత్రం 6 గంటల వరకూ  పోలింగ్ జరిగింది. తుది ఓటింగ్ శాతాన్ని ఎన్నికల సంఘం ధృవీకరించవలసి ఉంది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు జరగనుంది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఉడాన్ పథకం ప్రాంతీయ కనెక్టివిటీని పెంపొందించడం ద్వారా విమాన ప్రయాణాన్ని లక్షలాది మందికి అందుబాటులోకి తెచ్చిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నవంబర్ 17న, దేశీయ విమానయాన రంగం ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుందని, ఒకే రోజులో 5 లక్షల 5 వేల 412 మంది దేశీయ ప్రయాణీకులు విమాన సర్వీసులు వినియోగించుకున్నారని పౌర విమానయాన రంగం తెలిపింది. మొదటిసారిగా రోజువారీ ప్రయాణీకుల సంఖ్య 5-లక్షల మార్కును దాటింది. దేశవ్యాప్తంగా 3,100 విమానాలు నడపబడుతున్నాయి, ఈ విజయం గ్లోబల్ ఏవియేషన్ ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. "ఉడాన్" పథకం ఈ పరివర్తనలో కీలకపాత్ర పోషించింది, హెలికాప్టర్ సేవలతో సహా 609 మార్గాలను అమలు చేయడం మరియు దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సజావుగా కలుపుతోందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఉడాన్ పథకాన్ని అక్టోబర్ 21, 2016న ప్రారంభించారు. మొదటి ఉడాన్ విమానం ఏప్రిల్ 27, 2017న సిమ్లాను ఢిల్లీ మధ్యలో ప్రారంభమయ్యింది

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

15 లక్షల 89 వేల కోట్ల రూపాయల విలువైన 228 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పీఎం గతిశక్తి నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ మూల్యాంకనం చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈరోజు న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటి) అదనపు కార్యదర్శి రాజీవ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ, పిఎం గతిశక్తి చొరవ ప్రాజెక్టుల లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించిందని, అలాగే మొత్తం పనితీరును మెరుగుపరిచిందని తెలిపారు. గత మూడేళ్లలో 44 కేంద్ర మంత్రిత్వ శాఖలు, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు పీఎం గతిశక్తిలో చేరాయని వివరించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

దేశీయ బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్ల ద్వారా బొగ్గు దిగుమతి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో తగ్గింది. గత సంవత్సరం ఇదే కాలంలో ఎన్‌ఆర్ఎస్ బొగ్గు దిగుమతులు 70.81 నుంచి 63.28 మిలియన్ టన్నుల తగ్గాయి. థర్మల్ పవర్ ప్లాంట్ దిగుమతులు 10.71 నుంచి 9.79 మిలియన్ టన్నుల తగ్గాయని బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశీయ ఉత్పత్తిని పెంచడం, లాజిస్టిక్‌లను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికత దిశగా ఇంధన భద్రత, వ్యయ సామర్థ్యాన్ని నిర్ధారించడంపై మంత్రిత్వ శాఖ తన దృష్టిని పునరుద్ఘాటించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

కేంద్ర ప్రభుత్వం ఈ నెల 24న ఆల్ పార్టీ మీటింగ్ వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాలకు ముందుగా నిర్వహించనుంది. ఈ సమావేశానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించనున్నారు. అన్ని పార్టీల సమన్వయంతో ఉభయ సభల సమావేశాల సజావుగా సాగేందుకు ప్రభుత్వం ఈ సమావేశం నిర్వహిస్తోంది. కాగా శీతాకాల పార్లమెంటు సమావేశాలు ఈనెల 25న ప్రారంభం కానున్నాయి.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మూడు రోజుల లావోస్ పర్యటన నిమిత్తం ఆసియన్ రక్షణ శాఖ మంత్రుల సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సులో భాగంగా ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రత సమస్యల గురించి

చర్చించానున్నారు. ఆసియన్ రక్షణ శాఖ మంత్రులు ఈ సదస్సుకు హాజరవుతారు. దేశాల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఈ సదస్సు వేదిక కానుంది. అదే విధంగా రాజ్‌నాథ్ సింగ్ ఆస్ట్రేలియా, చిన, జపాన్, న్యూజిలెండ్, సౌత్ కొరియా దేశాలతో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం వుందని అధికార వర్గాలు తెలిపాయి.

================================
================================